https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 6
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
మంగళవారం/ఫిబ్రవరి/7/2023
https://vijayamdaily.com



# దమ్ముందా..?
# సస్పెండ్ చేయండి

(అశ్వరావుపేట-విజయంన్యూస్)
బీఆర్ఎస్ పార్టీ నాయకులకు దమ్ముందా..? ధైర్యముందా..? నన్ను సస్పెండ్ చేయండి.. నా అభిమానులు, నాతో వచ్చే నాయకులేందుకు సస్పెండ్ చేయడం. చేసేదేదో నన్నే చేస్తే పోతది కదా..? భయపడుతున్నరా.? అంటూ బీఆర్ఎస్ నేతలపై మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగంగా సవాల్ చేశారు. తన అనుచరులు కొందరిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంపై మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లను, వీళ్లను సస్పెండ్ చేయడం కాదని... ధైర్యం ఉంటే తనను సస్పెండ్ చేయాలని ఆయన సవాల్ విసిరారు. తనను కొద్దిరోజుల క్రితం వరకు పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించారని ఆయన గుర్తు చేశారు. వారి గెలుపు కోసం నన్ను ప్రాధేయపడ్డారని అన్నారు. తనకు బీఆర్ఎస్ సభ్యత్వం లేదని ఎవరో అంటున్నారట అని వ్యాఖ్యానించిన పొంగులేటి.. అలాంటప్పుడు డిసెంబర్ వరకు పార్టీ కార్యక్రమాల్లో తన ఫోటో ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. తనను నమ్ముకున్న అభిమానుల అభీష్టం మేరకే పార్టీ మార్పు ఉంటుందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు

- వాళ్లను, వీళ్లనేందుకు ..ధైర్యం ఉంటే నన్ను చేయండి
- సస్పెండ్లకు భయపడేరకం కాదు
- బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరిన మాజీ ఎంపీ పొంగులేటి
- పార్టీ మారడం ఖాయం.. కానీ తొందర నిర్ణయం తీసుకోను
- నా అభిమానులకు చీమ కుట్టినా సహించేదే లేదు
- సభ్యత్వమే లేదంటారా..?
- గిట్లయితే ఫ్లెక్సీల్లోనా ఫోటో ఎందుకు పెట్టిండ్రు
- మీ నేతల గెలుపు కోసం నన్ను ప్రాధేయపడలేదా..?
- సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు మోసం చేసిండు
- పదిహేను ఇళ్ళు కట్టి భూతద్దంలో చూపిస్తున్నారు
- ప్రభుత్వంపై మండిపడిన పొంగులేటి

2లో

# అవిశ్వాస డ్రామా

-ఇల్లెందు మున్సిపాలిటీలో గలాటా?
-మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసానికి తెరలేపిన 15 మంది కౌన్సిలర్లు
-కలెక్టర్ అవిశ్వాసాన్ని వ్యతిరేకిస్తున్నారంటున్న మహిళా కౌన్సిలర్లు
-కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద ఇల్లందు కౌన్సిలర్లు ధర్నా



(ఇల్లందు-విజయంన్యూస్)
ఇల్లందు మున్సిపాలిటీలో అవిశ్వాస డ్రామ జరిగింది.. మున్సిపల్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీని వదిలేసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంట వెళ్తుండటంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అవిశ్వాస హస్త్రాన్ని తెరపైకి తీసుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లతో అవిశ్వాస లేఖను జిల్లా కలెక్టర్ కు అందించేందుకు ప్రయత్నం చేశారు. పార్టీ మారేదిశగా అడుగులేస్తున్న మున్సిపల్ చైర్మన్ ను పదవినుంచి తప్పించాలనే ప్రయత్నంలో నిమగ్నమైన బీఆర్ఎస్ నేతలు, వారి పప్పులు ఉడికే పరిస్థితి కనిపించడం లేదు. అయితే మున్సిపల్ చైర్మన్ పని అయిపోయిందని చెప్పుకుంటున్న దశలో ఓ కౌన్సిలర్ మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేయబోతుందని ప్రచారం చేయడంతో పొంగులేటి వర్గీయుల గూటిలో రైళ్లు పరుగెడుతున్నాయి. గత ఏడాదికాలంగా ఇల్లందు మున్సిపాలిటీలో గందరగోళం నెలకొన్న విషయం అందరికి తెలిసిందే.మెజార్టీ సభ్యులు అవిశ్వాసానికి పట్టుబడుతూ వచ్చారు.

మిగతా 2లో..

# అదానీ గ్రూప్‌లపై విచారణ జరిపించాలి

-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్
-జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీ
-రోటరీ నగర్ ఎస్‌బిఐ ఎదుట నిరసన ధర్నా

2లో



## జర్నలిస్టులకు మంత్రి పువ్వాడ
# స్వీట్ న్యూస్



-ఇళ్ల పట్టాల పంపిణీ లైన్ క్లియర్
-విలేకర్ల సమావేశంలో ప్రకటించిన మంత్రి పువ్వాడ.
-ఈనెల 10న లేదా అసెంబ్లీ అనంతరం పట్టాలు పంపిణి చేస్తామన్న మంత్రి
-సీఎం కేసీఆర్, మంత్రులు పువ్వాడ, హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టులు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
ఈనెల 10వ తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలి పారు.గత నెల 18న ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో సీఎం ఇచ్చిన హామీ మేరకు

మిగతా 3లో..

# దమ్ముందా..? నన్ను సస్పెండ్ చేయండి




(అశ్వరావుపేట-విజయంన్యూస్)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని నెమలిపేట గ్రౌండ్లో జరిగిన పొంగులేటి శీనన్న ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు, గిరిజనులకు, ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న గిరిజనేతరులకు ఇల్లు లేని వారికి ఎలాంటి లాభం చేకూరలేదని, అక్కడక్కడ పది, పదిహేను ఇళ్ళు కట్టి భూతద్దంలో చూపిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. పోడు భూములకు, ఏజెన్సీలోని గిరిజనేతరులకు భూములకు పట్టాలిస్తామని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ ఊసే ఎత్తకపోవడం బాధాకరం అన్నారు. కనీసం గ్రామపంచా యితీలకు నిధులు ఏర్పాటు చేయకపోవడం, పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోగా, మళ్ళీ ఒక్కో గ్రామపంచాయితీకి పది లక్షలు, మున్సిపాలిటికి రూ. 30 లక్షలు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదం అని వ్యాఖ్యానించారు. సర్పంచ్‌లు తమ భార్యల మెడలో బంగారాన్ని తాకట్టు పెట్టి పంచాయితీలకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

**పార్టీ మారడం ఖాయం.. కానీ తొందర నిర్ణయం తీసుకోను..**

పార్టీ మారడంపై పొంగులేటి క్లారిటీ ఇచ్చారు. తాను పార్టీ మారడం ఖాయమని.. కానీ తొందర నిర్ణయాలు తీసుకోనని తెలిపారు. తన కార్యకర్తల మెజారిటి నిర్ణయం ప్రకారమే తాను నిర్ణయం తీసుకుంటానని.. కొన్ని పత్రికలు, టీవీ ఛానెళ్ళలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ పార్టీలోకి.. ఈ తేదీన వెళ్తున్నారు.. ఆ పార్టీలోకి, ఆ తేదీన వెళ్తున్నారని వస్తున్న వార్తలు సంతోషకరమే కానీ, తన అభిమానులు ప్రకటించిన పార్టీనే, తేదీ నాడే తాను నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.రాజకీయ నాయకులు చెప్పే మాటలు విని, తనను అభిమానించే నాయకులను ఇబ్బందికి గురిచేస్తే తనకు సమయం వచ్చిన నాడు వడ్డీ, చక్రపు వడ్డీతో పాటు తిరిగి చెల్లిస్తానని హెచ్చరించారు.

**సర్పంచ్‌లు తాళిబొట్లు అమ్మి అప్పులు తీరుస్తున్నారు**

రాష్ట్రంలో మహిళా సర్పంచ్ లు తమ తాళిబొట్లు అమ్మి బిల్ లు చెల్లించే ధౌర్భాగ్య స్తితిలో నేడు తెలంగాణ రాష్ట్రం ఉందని పొంగులేటి ఘాటు విమర్శ చేసారు. మాజీ ఎం.పి ఉమ్మడి జిల్లా నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం నెమలిపేట గ్రామం లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం లో ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో సర్పంచ్ ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని,అభివృద్ధి పనుల బిల్లులు రాక ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి దాపురించిం దని విమర్శించారు. వీళ్ల ఉసురు తప్పక తగులుతుందన్నారు. ప్రతి పంచాయతికి 10 లక్షలు , మున్సిపాలిటీకు 20 లక్షలు, ఇస్తాం అని చెప్పి ఎక్కడ కూడా ఇచ్చిన ధాఖాలాలు లేవన్నారు.

# అదానీ గ్రూప్‌లపై విచారణ జరిపించాలి

(ఖమ్మం ప్రతినిధి-విజయంన్యూస్)

అధాని గ్రూప్ ల పై నిష్పక్షపాత విచారణ జరిపించి సామాన్య మద్దతు తరగతి పేదల సొమ్మును విడిపించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం టిపిసిసి,సి యల్ పి పిలుపుమేరకు నగర కాంగ్రెస్ అధ్యక్షులు,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు మహమ్మద్ జావేద్,పాలేరు నియోజకవర్గ పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరరావులతో కలిసి సోమవారం సిటి సెంట్రల్ ఫంక్షన్ హాల్ దగ్గర నుండి రోటరీ నగర్ ఎస్బిఐ బ్యాంక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి బ్యాంకు ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కోట్లాదిమంది భారతీయుల కష్టార్జిత పొదుపును ప్రమాదంలో పడేస్తూ మార్కెట్ విలువను కోల్పోతున్న కంపెనీల్లో ఎల్ఐసి, ప్రభుత్వ రంగ బ్యాంకులు ఆర్థిక సంస్థలు పెట్టుబడులు పెట్టే అంశంపై పార్లమెంట్లో చర్చను ప్రారబించాలని అన్నారు. ఎల్ఐసి, ఎస్బిఐ లు మన దేశానికి గర్వకారణమని కోట్లాది మంది భారతీయులు కష్టపడి సంపాదించిన డబ్బుతో అవి నిర్మించబడ్డాయని అన్నారు.నేడు మోడీ తన ప్రాణ స్నేహితునికి సహాయం చేయాలనే ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం అధాని గ్రూప్ లో ఎల్ఐసీ ,ఎస్బిఐ మరియు ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడులు పెట్టేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.భారతీయ బ్యాంకులకు అధాని గ్రూప్ సుమారు 80వేల కోట్ల రూపాయలు బకాయి పడిందని అన్నారు. అదంతా సామాన్య ప్రజల కష్టార్జితమని అన్నారు. నల్లధనం వెనక్కి తెచ్చి పేదలకు పంచుత అన్నా మోడీ పేదల సొమ్మును తన స్నేహితులకు ధారదత్తం చేస్తున్నాడని ఆరోపించారు. హిండెన్ బర్గ్ రిపోర్ట్ పై పార్లమెంట్ లో చర్చ నిర్వహించాలని, ఏల్ ఐసీ, ఎస్బిఐ లో పెట్టుబడి పెట్టిన సామాన్య మధ్య తరగతి పేదలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను దుర్వినియోగం అవుతున్నాయని ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తీరు మార్చుకొని దేశాన్ని ప్రమాద స్థాయి నుండి కాపాడాలని హెచ్చరించారు.




ఈకార్యక్రమంలో ఖమ్మం నగర పిసిసి సభ్యులు, జిల్లా ఓబిసి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, మాళోత్ రాందాస్ నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు దొబ్బ సౌజన్య, జిల్లా యస్ సి సెల్ అద్యక్షులు బొడ్డు బొందయ్య, నగర కాంగ్రెస్ కార్పోరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు,పల్లెబోయిన భారతి చంద్రం, లకావత్ సైదులు నాయక్, కామేపల్లి జిల్లా పరిషత్ సభ్యులు బానోత్ వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్, జిల్లా ఓబిసి సెల్ ఉపాద్యక్షులు గజ్జెల్లి వెంకన్న, మండల కాంగ్రెస్ అద్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి, గింజల నర్సిరెడ్డి, అంబటి వెంకటేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోజడ్ల సతీష్, మూడుముంతల గంగరాజు యాదవ్, మద్ది వీరారెడ్డి, నగర బిసి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర మైనారిటి సెల్ ఛైర్మన్ అబ్బాస్, నగర సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెనిగండ్ల సత్యనారాయణ, బోజెడ్ల సత్యనారాయణ, ఏలూరి రవి కుమార్, నూకారపు వెంకటేశ్వర్లు, జహీర్, రజి నాయకులు శంకర్ నాయక్, వసీం, మారం కరుణాకర్ రెడ్డి, అజ్గర్, కొప్పుల గోవిందరావు, రామిరెడ్డి,గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, బాబా,ఖాదర్ బాబు,మ కొట్టె ప్రసాద్, బండి నాగేశ్వరరావు, ఇబ్రహీం,రజని, బత్తుల గీత, పుష్ప,దివ్య, విజయలక్ష్మి, లాల్ బి, ముజాహిద్దీన్ పాల్గొన్నారు.

# అవిశ్వాస డ్రామా

(మొదటిపేజీ తరువాయి)

అయినప్పటికీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రి అన్నదండలతో మున్సిపల్ చైర్మన్ నెగ్గకుచ్చారు. ఇప్పుడు మాత్రం కొంత ఇబ్బందులు కల్గే పరిస్థితి కనిపిస్తోంది. ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డులు బిఆర్ఎస్ జెండా ఎగరవేసింది. బిఆర్ఎస్ 19 స్థానాలు గెలిస్తే స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఒకరు, సిపిఐ నుండి ఒకరు గెలుపొందారుమున్సిపల్ చైర్మన్ జనరల్ కావడంతో దమ్మలపాటి వెంకటేశ్వరరావు చైర్మన్ అయ్యాడు. ఆయనకు ఎమ్మెల్యే హరిప్రియ, ఎమ్మెల్సీ తాత మధు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు ఉండడంతో తిరుగులేకుండా పోయింది.అయితే వార్డులో ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపణలు వెల్లివేత్తాయి. ఈ నేపద్యంలో కొందరు మహిళా కౌన్సిలర్ల పై దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు చైర్మన్ ఎదుర్కొంటున్నారు. వీరంతా ఏకమై గత కొంతకాలంగా చైర్మన్ పై అవిశ్వాసానికి పట్టుబడుతున్నారు. అందరూ ఎమ్మెల్యే హరిప్రియ దగ్గర విషయం చెప్పిన సమస్య పరిష్కారం కాలేదు.ఈయన పద్యంలో కొందరు కౌన్సిలర్లు మాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య వైపు నిలబడ్డారు.మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులుగా ఉంటూ ముందుకు నడుస్తున్నారు.గత నెలలుగా అవిశ్వాసం పై పోరాడుతున్న కౌన్సిలర్లు తాజాగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు బైఠాయించారు.కలెక్టర్కు వినతి పత్రం అందించారు.అవిశ్వాసం పెట్టకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని మహిళ కౌన్సిలర్లు హెచ్చరిస్తున్నారు .ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది.

**తెర మీదికి కొండపల్లి సరిత?**

ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ కొండపల్లి సరిత వస్తుంది.20వార్డు నుంచి గెలుపొందిన సరిత సొంత డబ్బులతో వార్డును అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతుంది.15 మంది వార్డు కౌన్సిలర్లు సరితకు సంపూర్ణ మద్దతిస్తున్నారు.మొత్తం 24 మంది కౌన్సిలర్లు 15 మంది ఆమె వెంటే ఉన్నారు.వీరంతా అజ్ఞాతవానికి వెళ్ళినట్టు తెలిసింది.అవిశ్వాసం పెడితేనే కౌన్సిల్లో అడుగుపెడతామని శబ్దం చేస్తున్నారు.ఈ మేరకు కలెక్టర్ని కలిసి వినతి పత్రం అందించి ధర్నా చేశారు.రాబోయే రోజుల్లో ఏం జరుగుతోంది చూడాలి.

# తెలంగాణ వైపు దేశం చూపు

**-ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం**

**-మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్**



**ఏన్కూర్, ఫిబ్రవరి 6 (విజయం న్యూస్)**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, తెలంగాణ వైపు దేశం చూస్తున్నదని వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అన్నారు. సోమవారం ఏన్కూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని టికెట్ ఎవరికీ ఇచ్చినా ఐక్యంగా బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు విస్తృతంగా ప్రచారం చేయాలని, రానున్న ఎన్నికల్లో మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. తొలుత మదన్ లాల్ ఏన్కూర్ లోని ఏఎంసీలో కార్మికులతో మాట్లాడారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యురాలు బాధావత్ బుజ్జి, దిశా కమిటీ జిల్లా సభ్యుడు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నామ వెంకయ్య, వై. మోహన్ రావు, సిహెచ్ కోటేశ్వరరావు, సిహెచ్ నరసింహారావు, ఇంజం పుల్లయ్య, వీరయ్య, రంగయ్య, రైలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు మంత్రి స్వీట్ న్యూస్



(మొదటిపేజీ తరువాయి)

నెల రోజుల వ్యవధిలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను అందజేస్తామని బహిరంగ సభ వేదిక ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన విషయం తెలిసింది. నెల రోజుల వ్యవధిలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను అందజేస్తామని బహిరంగ సభ వేదిక ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన విషయం తెలిసింది. సీఎం ఇచ్చిన హామీ మేరకు ఈ బాధ్యతలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ అప్పగించగా హరీష్ రావు ఆదేశం మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్ సోమవారం హైదరాబాద్ నుంచి నేరుగా కలెక్టరేట్ కు చేరుకొని జిల్లా కలెక్టర్ ఇతర రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ పై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే స్థలం గుర్తించడమైందని, ప్రతి జర్నలిస్టు కి 200 గజాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో పనిచేసే జర్నలిస్టులకు, ఫోటోగ్రాఫర్లకు, టౌన్ రిపోర్టర్లకు, కెమెరామెన్ లకు అందరికీ ఇళ్లస్థలాలు పంపిణీ చేస్తామని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కూడా అజయ్ కుమార్ తెలిపారు. ఈ నెల 10న హరీష్ రావుకు అసెంబ్లీలో వైద్యం బడ్జెట్ పద్దు పై ప్రసంగించే అవకాశం ఉంటే ఆ రోజు ఖమ్మం కు రానిపక్షంలో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత ఈనెల 13 గాని లేదా 14 తేదీల్లో గాని కేవలం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ కోసం హరీష్ రావు హైదరాబాద్ నుండి ఖమ్మం విచ్చేసి జర్నలిస్టుల పట్టాలు పంపించేసి తిరిగి వెళ్తారని మంత్రి పువ్వాడ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నెలరోజుల వ్యవధిలో నే పట్టాల పంపిణీ పూర్తి చేసేందుకు సంసిద్ధులు అయినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కూడా అజయ్ కుమార్ కి, జిల్లా కలెక్టర్ గౌతమ్ కి జర్నలిస్ట్ ల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ విజయ్, కలెక్టర్ వీ.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ మధుసుధన్ తదితరులు ఉన్నారు.

**జర్నలిస్టుల్లో సంతోషం నింపిన అజయ్ నిర్ణయం : కేసీఆర్, హరీష్, అజయ్లాకు కృతజ్ఞతలు తెలిపిన ఐజేయు**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిర్ణయం, ప్రభుత్వ పెద్దల తోడ్పాటు, జర్నలిస్టుల్లో సంతోషాన్ని నింపాయని టియుడబ్ల్యూజె (ఐజెయు) తెలిపింది. గడచిన మూడు, నాలుగేళ్లుగా జర్నలిస్టులకు ఎలాగైనా ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలన్న స్థిర లక్ష్యంతో అజయ్ పనిచేశారని ఆయన పట్టుదలతో పాటు ముఖ్యమంత్రి కేసిఆర్, హరీష్ రావుల తోడ్పాటు ఖమ్మంలో జర్నలిస్టుల నివాస స్థలాల పంపిణీకి కారణమైందని ఐజెయు ఖమ్మంజిల్లా కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపింది. సోమవారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు సంబంధించి మంత్రి అజయ్ ప్రకటన తర్వాత ఐజెయు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. సుదీర్ఘ కాలంగా జర్నలిస్టులు ఎదురు చూస్తున్న ఓ కలను నిజం చేసే ప్రయత్నంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొంది. టియుడబ్ల్యూజె (ఐజెయు) అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలతో పాటు నివాస స్థలాల కోసం పోరాడుతుందని ఆ పోరాట క్రమంలో పాలు పంచుకుని పరిష్కారానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఖమ్మంజిల్లాలో పనిచేస్తున్న అర్హత గల ప్రతి జర్నలిస్టుకు నివాస స్థలం దక్కేలా మంత్రి అజయ్కుమార్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐజెయు మంత్రికి విజ్ఞప్తి చేసింది. కృతజ్ఞతలు తెలిపిన వారిలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. పాపారావు, కూరాకుల గోపి, నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ కోశాధికారి పురుషోత్తం, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆలస్యం అప్పారావు, జాకీర్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు కమటం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**జర్నలిస్టులకు ఇండ్లప్లాట్ల పంపిణి ప్రకటన పై టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) హర్షం**

ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నటువంటి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి ఖమ్మం జిల్లా టియూడబ్ల్యూజే పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని టీయుడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు అకుతోట అదినారాయణ, ప్రధానకార్యదర్శి చిర్రారవి హర్షం వ్యక్తం చేశారు. మొదటినుంచి జర్నలిస్టుల కష్టనష్టాలు సాధకబాధకాలు తెలిసిన వ్యక్తిగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జర్నలిస్టులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతానని ప్రకటించి ఉన్నారని, దానికి సంబంధించిన స్థల సేకరణ మౌలిక వసతులు కల్పన మీద చాలా రోజుల నుంచి పనిచేస్తున్నారని అన్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఖమ్మం జిల్లాకు విచ్చేయటం, ఆ రోజున జర్నలిస్టులు ఇళ్లస్థలాలు కావాలని విజ్ఞప్తి చేయడం ముఖ్యమంత్రి స్పందించి మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ లను ఇన్చార్జులు గా నియమించడం సమస్య కొలిక్కి వచ్చిందని హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. జర్నలిస్టుల కుటుంబంలో ఆనందాన్ని నింపేందుకు విశేష కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారికి , వారికి అండగా నిలిచి జర్నలిస్టు లోకానికి తీపి కబురు తెలిపిన మంత్రి హరీష్ రావుకి సదా రుణపడి ఉంటామని టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ప్రకటిస్తోంది. ముఖ్యమంత్రి గారు హామీ వచ్చిన మరుసటి రోజు నుంచే వేగంగా స్పందించి సంబంధిత ఫైలును ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపి , జర్నలిస్టులకు స్థలాలు మంజూరు చేయడంలో తనదైన పాత్ర పోషించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ కి కూడా టియూడబ్ల్యూజే (టీజేఎఫ్) పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తుంది. యూనియన్లకు అతీతంగా, పనిచేసే జర్నలిస్టులే ప్రామాణికంగా, పైరవీలకు తావు లేకుండా, అనవసరపు ఆర్భాటం లేకుండా ఇంతటి బృహత్కర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నటువంటి మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్ కుమార్ కి , వారికి వెన్నుదన్నుగా నిలిచిన అధికారులు, వారి సిబ్బందికి టియుడబ్ల్యూజే పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని టియు డబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినా రాయణ , ప్రధాన కార్యదర్శి చిర్రా రవికుమార్ ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్ ప్రశాంత్ రెడ్డి , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు వి. రామకృష్ణ ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్ తెలిపారు..

# అంబేడ్కర్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయాలి

**-మాదిగ ఐక్య వేదిక డిమాండ్**
**-పూల మాలలు వేయడానికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు**
**-అధికారులు వెంటనే స్పందించాలి.**
**-మాదిగ ఐక్య వేదిక అధ్యక్షులు రావులపల్లి**

**మణుగూరు ఫిబ్రవరి 6 (విజయం న్యూస్)**

మణుగూరు పట్టణంలో అంబెడ్కర్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మాదిగ ఐక్య వేదిక పినపాక నియోజక వర్గ అధ్యక్షులు రావులపల్లి రామమూర్తి అన్నారు.ఆదివారం ఐక్య వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబెడ్కర్ జయంతి, వర్ధంతి,వేడుకలు జరుపుకోవాలంటే విగ్రహానికి పూలమాలలు వేయాలంటే విగ్రహం చుట్టూ మెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కొంతమంది నాయుకులు విగ్రహానికి దండలు వేయడానికి ఎక్కబోయి కింద జారీ పడిన సందర్భంలో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు..కావునా సంబంధిత మున్సిపల్ కమిషనర్,అధికారులు వెంటనే స్పందించి వెంటనే మెట్లు ఏర్పాటు చేయాలని మాదిగ ఐక్య వేదిక కమిటీ కోరారు...ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు,సీనియర్ సలహాదారులు బోయిళ్ళ రమణయ్య,ట్రెజరర్ నల్లగట్ల రఘు,నియోజక వర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ సిద్దెల తిరుమల రావు,కార్యదర్శి పొడుతూరి ప్రసాద్,సహాయ కార్యదర్శి పొడుతూరి విక్రమ్,సింగరేణి ఉద్యోగ సంఘాల నాయకులు కాజిపేట కృష్ణ,ఈదునూరి రాజేష్, ఐక్య వేదిక నాయుకులు గడ్డం రాము, కన్నెగంటి వేణు,పడిదల రమేష్ తదితరులు పాల్గొన్నారు




# సారా విక్రేతకు లక్ష రూపాయలు జరిమానా

**ఏన్కూరు, ఫిబ్రవరి 6 (విజయం న్యూస్)**

మండల పరిధిలోని అక్కినాపురం తండాలో నాటు సారా అమ్ముతూ పట్టుబడిన కేసులో రత్న అనే వ్యక్తికి తహసిల్దార్ సోమవారం లక్ష రూపాయలు జరిమానా విధించారు. రత్న అనే వ్యక్తి గత అక్టోబర్ లో నాటు సారా అమ్ముతూ పట్టు పడడంతో అప్పట్లో అతనిపై బైండోవర్ కేసు నమోదు చేశారు అయితే మళ్లీ నాటు సార

అమ్ముతూ పట్టుబడటంతో ఎక్సైజ్ అధికారులు రత్నాలు తహసిల్దార్ ఎదుట హాజరు పరచడంతో లక్ష రూపాయలు జరిమానా విధించారు. నాటు సారా ఎవరైనా అమ్మిన తయారు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ జుల్ఫకర్ మహమ్మద్ హెచ్చరించారు

# కంటి వెలుగుకు విశేష స్పందన

**కారేపల్లి ఫిబ్రవరి6 (విజయం న్యూస్):**



మండలంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని వైద్యాధికారి శ్రేష్ఠ అన్నారు. మండలంలోని మంగళ్ తండా భజే తండా గ్రామాలలో సోమవారం కంటి వెలుగు క్యాంపులు జరిగాయని అన్నారు. ఈ సందర్భంగా రెండు క్యాంపులలో 340 మందికి పరీక్షలు నిర్వహించామని అన్నారు. ఈ క్యాంపులలో 43 మందిని శస్త్ర చికిత్సల కోసం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. 24 మందికి కళ్ళద్దాల పంపిణీ జరిగిందని, మరో 20 మందికి కళ్ళద్దాల కోసం ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. కంటి వెలుగు క్యాంపులో వైద్యాధికారి డాక్టర్ రంజిత్, హెల్త్ సూపర్వైజర్లు విజయ, పద్మ, జర్పుల పుష్ప, చందన, అంజలి, కృష్ణవేణి పాల్గొన్నారు.

# గార్ల ఒడ్డులో సమస్యల పరిష్కారానికి సర్పంచ్ చర్యలు

**ఏన్కూరు, ఫిబ్రవరి 6 (విజయ న్యూస్)**



గార్ల ఒడ్డు గ్రామంలో సమస్యల పరిష్కారానికి సర్పంచ్ భూక్య కాంతి, బాలాజీ సత్వరమే చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం చిన్న రాములు ఇంటి వద్ద నుండి నజీర్ పొలం వరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ తీయించారు. ముత్యాలమ్మ గుడి వద్ద బొంగలు వేయించారు. మినీ అంగన్వాడి కేంద్రం దగ్గర మట్టి తోలకం, పైప్ లైన్ లీకేజీ పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా కాంతి, బాలాజీ తో పాటు సెక్రటరీ నరేష్, పాల్గొన్నారు.

# అధిక ధరలకు మద్యం విక్రయాలు

-ప్రజల సొమ్ముతో తమ ఖజాన నింపుకుంటున్న వైన్ షాప్ యాజమాన్యం.
-మందు బాబుల జేబుకు చిల్లులు పెడుతున్న మద్యం దుకాణదారులు.
-వైన్ షాపులలో కనుమరుగవుతున్న అన్ని రకాల బ్రాండ్లు.
-బెల్ట్ షాపుల్లో కనువిందు చేస్తున్న అన్ని రకాల బ్రాండ్లు.
-సిండికేట్లను మూసివేసిన ఏదేచ్ఛగా వైన్స్ లోనే దందా నిర్వహిస్తున్న మద్యం షాప్ యజమానులు.

**మణుగూరు /భద్రాచలం జనవరి 6 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో అధిక ధరలతో బెల్టు షాపులకు విక్రయిస్తున్న మద్యం షాపు యాజమాన్యాం. మద్యం షాపుల్లో అరకొర బ్రాండ్లను ఉంచి అధిక మొత్తంలో అమ్ముడయ్యే బ్రాండ్లన్నింటినీ అధిక ధరకు బెల్టు షాపు లకువిక్రయిస్తున్నా రని అంటున్నారు.పగలంతా ఏదో ఒక పని చేసుకుని సాయంత్రానికి ఒక కోటర్ తాగి పడుకుందామనుకునే పేదవారి రోజు మొత్తం కష్టపడితే వచ్చే ఆదాయం 300నుంచి 400వందలు కాగా వారు తాగే మద్యం ధర వైన్ షాపుల్లో120 రూపాయలు కాగా వైన్ షాపులో దొరకట్నీ కారణం చేత వాళ్లు బెల్టు షాపులని ఆశ్రయిస్తున్నారు బెల్ట్ షాపుల్లో ఆ కోటకు దొర సుమారు180 రూపాయలుగా చెబుతున్నారు వాళ్లు సంపాదించిన సంపాదనలో ఒక కోటర్ కి అయ్యే ఖర్చు 200 నుండి 220 వరకు అవుతుందని వాపోతున్నారు సంపాదనలో సగం మందికే ఖర్చువుతుంది అంటున్నారు మరి ఎందుకు ఇలా చేస్తున్నారు అని ప్రశ్నిస్తే అది తాగకపోతే మరుసటి రోజున ఒళ్ళు నొప్పులతో పనికి వెళ్లలేమంటున్నారు జేబులకు చిల్లులు పెడుతున్నారని జనాలు వాపోతున్నారు .మద్యం దుకాణాలలో నామమాత్రపు బ్రాండ్లను ఉంచుతూ అధికంగా అమ్ముడవుతున్న రకాల అన్నింటిని బెల్టు షాపులకు సుమారు 30 40 రూపాయల వరకు అధిక మొత్తంలో తీసుకొని వారికి విక్రయిస్తున్నట్టు దానితో కావలసిన బ్రాండ్లు వైన్ షాపుల దొరక్క బెల్ట్ షాపులను ఆశ్రయించాల్సి వస్తుందని వాపోతున్నారు. భద్రాచలంలో వైన్ షాప్ యజమానులు కలిసి సిండికేట్ గా ఏర్పడి ఒక




షాపుని సిండికేట్ గా మార్చుకొని అక్కడినుండి బెల్ట్ షాపు యజమానులకు విక్రయిస్తుండేవారు స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మన ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఆ షాప్ పై తగిన చర్యలు తీసుకొని షాపును మూసి వేయడం జరిగింది. అయినా వైన్ షాప్ యజమానులు వైన్ షాపు నే సిండికేట్ గా మార్చుకొని అక్కడే బెల్ట్ షాపు యజమానులకు అధిక ధరలకు సరుకును విక్రయిస్తున్నారు ప్రజలతో రద్దీగా ఉండాల్సిన వైన్ షాపులు బెల్ట్ షాపు యజమానులతో రద్దీగా ఉంటున్నాయి, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**నూతన బడ్జెట్‌పై సంతోషం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**కారేపల్లి ఫిబ్రవరి6 (విజయం న్యూస్):**

కారేపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ఆదేశానుసారం అసెంబ్లీలో సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేసిందని, అన్ని వర్గాలు, కులాల వారిగా పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీటీసీ బాణోత్ రమేష్, సర్పంచ్ ఆదినారాయణ, ఎట్టి రామారావు లు మాట్లాడుతూ మేము సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ నాయకత్వంలో పార్టీ బలోపేతం కోసం పని చేస్తామని, కొందరు వ్యక్తులు తమను పక్కదోవ పట్టించాలని చూశారని తెలుపుతూ రానున్న కాలంలో పార్టీలో చురుగ్గా పాల్గొంటూ ఎమ్మెల్యే నాయకత్వాన్ని బలపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్ ఇస్లావత్ బన్సీలాల్ లు, సొసైటీ చైర్మన్ వైస్ చైర్మన్ లు దుగ్గినేని శ్రీనివాస్ ధరావత్ మంగీలాల్, ఎంపీటీసీలు ధరావత్ పాండ్య నాయక్, భూక్య సోని జంలా, సర్పంచ్లు బానోత్




కుమార్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, ఆడప పుల్లారావు, సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, మీడియా కో ఆర్డినేటర్ రాంకిషోర్ నాయక్, మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ పాషా, గ్రామశాఖ అధ్యక్షులు ఎడ్లపల్లి రాము, అంగోత్ మత్రు, అంగోత్ ఠాగూర్, కార్యాలయం ఇంచార్జి తొగరు శ్రీను తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో పలువురి చేరిక.

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రఘునాథపాలెం మండలం వివి పాలెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఖమ్మం వీడీవోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. గ్రామ మాజీ సర్పంచ్ తేజవాత్ కళావతి తో పాటు తేజవత్ సౌమిత్, లాల్ కుమార్, చిర్రా రామ కృష్ణ, ఆదినారాయణ, తగరం కిరణ్, సాయి, బానోత్ ఉపేందర్, హరీష్, భీమా తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోలుపునూరి దానయ్య మార్కెట్ డైరెక్టర్ కుతు%శీ%బాక నరేష్, గ్రామ పార్టీ కార్యదర్శి వర్దబోయిన కోదండరాములు, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాలోత్ రమేష్, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు గుగులోతు ప్రవీణ్, సీనియర్ నాయకులు కూరాకుల సత్యం, పరిటాల వెంకన్న పాల్గొన్నారు.



## 86 వ బూత్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ముత్యం బాబు.



**మణుగూరు ఫిబ్రవరి 6 (విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు " రేగా కాంతారావు" ఆదేశాల మేరకు దమ్మక పేట గ్రామ పంచాయతీ 86వ బూత్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన మణుగూరు మండలబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు "ముత్యం బాబు"..ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి పోషం నరసింహారావు,బిఆర్ఎస్ పార్టీ మణుగూరు మండల ప్రధాన కార్యదర్శి రామిడి రామిరెడ్డి మరియు స్థానిక సర్పంచ్ కొరసా రాంబాబు పాల్గొన్నారు...దమ్మక్కపేట గ్రామం నందు బూత్ కమిటీ సభ్యులతో సమావేశమును ఏర్పాటు చేసి ముత్యం బాబు మరియు ముఖ్య అతిథులు పోషం నరసింహారావు ,రామిడి రామిరెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మన నాయకుడు " రేగా కాంతారావు" ని భారీ మెజారిటీతో గెలిపించడానికి అందరూ సన్నద్ధమై సిద్ధంగా ఉండాలి నిజాయితీగా పనిచేసి మన నాయకున్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన భుజాలపై ఉందని వారు కమిటీ సభ్యులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,86వ బూత్ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

## మణుగూరు ఏరియా జిఎం ను కలిసిన యస్.సి, యస్.టి అసోసియేషన్ నాయకులు




**మణుగూరు ఫిబ్రవరి 6 (విజయం న్యూస్)**

మణుగూరు సింగరేణి ఏరియా నందు ఏరియా జనరల్ మేనేజర్ గా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన దుర్గం. రాం చందర్ ని మణుగూరు ఏరియా సింగరేణి యస్.సి, యస్. టి అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఉత్పత్తి ఉత్పాదకత పాటు కార్మిక సంక్షేమంలో ఏరియా కీర్తీ ప్రతిష్టలను మరింత పెంపొందించాలని వారంత ఆకా ంక్షించారు.అనంతరం కమిటీ సభ్యులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి. జి యం పర్సనల్ రమేష్ , బ్రాంచి కార్యదర్శి పీక శంకర్, ప్రచార కార్యదర్శి కోట పాల్, యస్.సి, యస్. టి లైజన్ ఆఫీసర్స్ నరసింహ రావు , సతీష్ , ఓ. సి 2 అడిషనల్ మేనేజర్ కళ్యాణ్ రామ్ , రామకృష్ణ , అకౌంట్ ఆఫీసర్ రమేష్ , సీత , సెంట్రల్ ట్రెజ రర్ రాయలింగు , ఏరియా వైద్య నిపుణులు రమణయ్య , సెంట్రల్ కమిటీ ఆర్గనైజర్ వెంకట రత్నం , అంతోటి మార్ట్న , డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలసిన ఎంపీపీ శకుంతల

**కారేపల్లి ఫిబ్రవరి6 (విజయం న్యూస్):**


కలెక్టరేట్ నిర్వహించే ప్రజావాణిలో సందర్భంగా సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల, జిల్లా కలెక్టర్ వీపీ గౌతను కలసి మండలంలోని మిగిలిన పోడు భూములకు సంబంధించిన ఫైల్స్ ను తిరిగి %ాణుాజ% ఎస్ డి ఎల్ సి నిర్వహించి, వాటిని కూడా అర్హులుగా గుర్తి ంచాలని కోరారు. ఎంపీపీతో పాటు సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బానోత్ కు మార్, బానోత్ శంకర్, మీడియా కో ఆర్డినేటర్ భూక్య రాంకిషోర్ నాయక్ లు ఉన్నారు.



# ప్రతి గడపా తడతాం ప్రతి సమస్య తెలుసుకుంటాం

**-హత్ సే హత్ ప్రారంభంలో జిల్లా , నగర కాంగ్రెస్ అధ్యక్షుల్లు**

**-జోడో యాత్ర స్ఫూర్తితో హత్ సే హత్ యాత్ర**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

హత్ సే హాత్ యాత్రలో భాగంగా ప్రతి ఇంటిని ప్రతి గడపను తడతామని ప్రతి సమస్యను తెలుసుకుంటామని జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళా దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్ లు అన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం, టీపీసీసీ, సీఎల్పీ సూచన మేరకు సోమవారం ఖమ్మం నియోజకవర్గం లో 9వ డివిజన్ లో హత్ సే హత్ యాత్ర ను ప్రారబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి కాంగ్రెస్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు కాంగ్రెస్ పార్టీ హత్ సే హత్ యాత్ర ను ప్రారంభించిందని తెలిపారు. జోడో యాత్ర స్ఫూర్తితో హత్ సే హత్ యాత్ర ను విజయవంతం చేస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో ప్రజలు విసుగు చెందారని యావత్ భారతదేశం కాంగ్రెస్ వైపు చూస్తుందని అన్నారు. నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్,గ్యాస్, విద్యుత్ ఛార్జీలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయని, దీంతో సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరి విమర్శలు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఆరోపించారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను కెసిఆర్ ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని, రాష్ట్రాన్ని ఆగం చేసింది కాక దేశాన్ని ఉద్ధరిస్తానని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. యావత్ ప్రజానికం మోడీ, కెసిఆర్ మాటలను నమ్మే పరిస్థితి లేదని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తయారు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల కరపత్రాలను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్ లు 2వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు,8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,5వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబాయిన భారతీ చంద్రం, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, వడ్డే నారాయణ, మలోత్ రాందాస్ నాయక్, పుచ్చకాయల వీరభద్ర%శీ%, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య, ఖమ్మం మైనారిటీ అద్యక్షులు అబ్బాస్ బెగ్, బీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, డివిజన్ అద్యక్షులు బోజెడ్ల సత్యనారాయణ,దేవత్ దివ్య శంకర్ నాయక్, భీమా రెడ్డి రమేష్, షేక్ రజ్జి, బండి నాగేశ్వరరావు, వెనిగండ్ల సత్యనారాయణ, దొడ్డ ప్రవీణ్,వెచ్చ చలపతి రావు, గడ్డం వెంకటయ్య, పర్వత శ్రీను, నుకారపు వెంకటేశ్వర్లు,మామిడ్నాలు పుల్లయ్య, వీరయ్య గౌడ్, దారమల్ల భాస్కర్, దాసరి పూర్ణచంద్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పాలేరు నియోజకవర్గంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర



(ఖమ్మంరూరల్/కూసుమంచి-విజయంన్యూస్)

ప్రతి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ భావజాలాన్ని,ఆలోచనలను, భారత్ జోడో సందేశాన్ని ప్రజలకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు వివరిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత గౌరవనీయులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగింపును కొనసాగిస్తూ ఏఐసీసీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. గ్రామంలో ప్రతి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ భావజాలాన్ని, ఆలోచనలను, భారత్ జోడో సందేశాన్ని ప్రజలకు జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు వివరిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లేం వెంకట్ రెడ్డి, మద్ది వీరారెడ్డి నాగరాజు, అంజని గౌడ్, యడవల్లి నాగరాజు హాజరైయ్యారు.



# పరామర్శల చిత్రం...ప్రజాసందర్శనం భలే విచిత్రం”

(ఖమ్మం-విజయంన్యూస్)

## లోడిగ. వెంకన్నయాదవ్- సామాజిక వెత్త. పాలేరు.!

అలనాడు రాజులకాలంలో రాజు ప్రజాసందర్శనం సందర్భంగా బయటకు వచ్చినప్పుడు “రాజు వెడలే రవి తేజము లలరగ.... కత్తులు కటారులు తళతళ మెరువగా” అన్నట్టుగా ఈనాడు రాజకీయ నాయకులు ప్రజలను సందర్శించడానికి వెళ్ళుతున్నతీరు రాజుల కాలంలా తలపించేలాఉంది. ఉద్దేశం మంచిదే అయినప్పటికీ సందర్భం ఏదైనా సరే నాయకుడు మా ఇంటికి రావాలి అని కార్యకర్తలు అనుకోవడం లో తప్పులేదు. కాని అన్నిరాజకీయ పార్టీ ల ముఖ్య నాయకులందరు మా ఇంటికి రావాలి అని కార్యకర్తలు కోరుకొంటున్నారు. వెళ్ళడానికి నాయకులు కూడ ముచ్ఛటపడుతున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా నాయకులు వెళ్ళుతున్నతీరు అక్కడి పరిస్థితి గమనంలో లేకుండా చూపురులను రోతపుట్టించేలాఉన్నాయి. ముఖ్యకార్యర్తల కుటుంబం లోఎవరైనా చనిపోతే చూడటానికి వెళ్ళుతున్న నాయకుడి వెంట కార్లు సైకిల్ మోటారు ర్యాలీ అక్కడి కి చేరుకొనేటప్పటికి విశాదఛాయలు అలుముకున్న ఆ ఇంట్లో వాతావరణం ఒక్కసారిగా అలజడి మొదలౌతుంది. నాయకుడు వస్తున్నాడు అని ఏడుపు మొదలైన ఇంట్లో అది మరచి నాయకుడికోసం ఆరాటపడుతుంటారు ఒక్కసారిగా శవాన్ని వదిలేసి నాయకుడికి స్వాగతం పలికే పనిలో నిమగ్న మైపోతున్నారు. జరగండి..జరగండి అని ఒక అలజడి వాతావరణం ఏర్పడేలాతయ్యారు అవుతుంది. అంతటితో ఆగక నాయకుడు శ్రద్ధాంజలి గటించి శవానికి దండ వేసేసమయములో ఫోటోగ్రఫీ ,సెల్ ఫోన్ లో ఫోటో లకోసం ఫోజులు ఇచ్ఛే కారిక్రమము జరుగుతుంది. ఆ కుటుంభానికి ఒక వేళ్ళ ఆర్థిక చేయూత నివ్వవల్సిన పరిస్థితి వచ్చినప్పుడు, ఆ నాయకుడు ఓదార్పు సమయంలో శవం ప్రక్కన ద్వితీయ శ్రేణి నాయకుల హడావుడి అంతాఇంతా కాదు. నాయుడు వెనుదిరిగి వెళ్ళే సమయంలో కుటుంబ సభ్యులు అందరూ శవాన్ని వదిలేసి నాయకుడి కారువద్దకు వెళ్ళి ఊపిరి సలపకుండా కారుచుట్టుచేరి వంగివంగి దండాలు పెట్టి నాయకుడిని సాగనంపుతారు. ఇదంతా చూస్తుంటే మనం ఎటువైపు పయనిస్తున్నాము అని పిస్తుంది. ఇంటి విశాద ఛాయలు ఎటువైపు తీసుకెళ్లుతున్నామొ చూపురులను ఆలోచింపచేస్తున్నాయి. అంతటితో ఆగక మరలా మరోనాయకుడికోసం ఎదురుచూపులు.ఇలా దహనసంస్కారాలు అయ్యేవరకు ఇదేతంతు. ఆ వెనువెంటనే ఫేస్బుక్స్, వాట్సప్ లో తీసిన ఫోటోలు చక్కర్లు కొట్టేలా ఒకరికి పదిమంది అదే పనిగా సోషల్ మీడియాలో పోస్టింగులు. చనిపోయిన దెగ్గరి నుండి దినఖర్మాలయ్యే వరకు ఏనాయకుడు పరామర్శ కు రాలేదో ఆ నాయకుడి పి.యే,కి ద్వితీయ శ్రేణి నాయకులు వారి ఇష్టమైన నాయకులు వచ్చే వరకు ఒకటే ఫోన్ లు. పెండ్లి దెగ్గరి నుంచి పదహారు రోజుల పండగ వరకు ,చావుదెగ్గరి నుంచి అంటుతలకల వరకు ఇదే తంతు.!

ఇదంతా ఒక ఎత్తు కాగా వచ్ఛే అథితులకు రుచికరమైన వంటకాలు తమ నాయకుడు తినిపోయేవరకు ఒకటే హడావుడి. గతంలో పిలవకుండా ఏఒక్కరు గ్రామాల్లో భోజనాలకు వచ్ఛేవారు కాదు. కాని ఇప్పుడు ఏవర్ని ఎవరు పిలిచారో తెలియదు గాని వండిన వంటకాలు ఊడ్చిపడేస్తున్నారు.ఈ రద్దీని తట్టుకోటానికి కుటుంబికులు వేలమంది కి అంచనా తెలువకుండా వంటకాలు వండిస్తున్నారు. సామాన్య మానవుడికి ఇది పెను భారంగా మారిపోతుంది.!

ఇదంతా ఎవరికోసం ,ఎవర్ని పిలిచాము ,ఎవరు వచ్చారు అని టెంట్లు కిందపడేసినాకా లెక్కలు మొదలేయటం మొదలౌతుంది. అదిపెండ్లయినా ,చావైనా సరే ఇదే



వరస.ఇంకో అడుగు ముందుకు వేసి వచ్ఛేనాయకుల సౌకర్యార్థం పెక్సీలు, బ్యానర్లు, బారికేడ్లు, కటౌట్లు, తమ ఇంటినుండి రహదారి పోడువునా ఇండికేడ్స్ రంగురంగుల డిజైన్లు తో అందంగా అలంకరిస్తున్నారు. మన ఇంటి కోసం, మన కుటుంబం కోసం నిర్వహించుకొనే ఆనందం, విశాదవేడుకలు వికృత చేస్టలతో సందర్భం మరచి ఇంటి వాతావరణం, సాంప్రదాయం, సంస్కృతిని ఆదమరచి ఆనందహేళగా, ఎవరిమెప్పునో పొందటానికి అర్రులు చాచి వెర్రితలలు వేస్తున్నాము.!

ఇదిగమనించిన రాజకీయ నాయకులు గెలిచేవారు ,భౌషత్ లో ప్రజాప్రతి నిధులుగా గెలుస్తాను అన్ననమ్మకంతో నాయకులు గ్రామాల్లో కి రావటానికి ఇష్టపడుతున్నారు. వారికి లభిస్తున్న ఆదరణ, గౌరవం మర్యాద టన్నుల కొలది కార్యకర్తలదెగ్గర లభిస్తుంది గనుక అది పెండ్లయినా చావైనా పంచకట్టు ఓణీల పంక్షన్ అయినా సందర్భం ఏదైనా, సమయం ఎప్పుడైనా రాజకీయ నాయకులు రావడానికి క్యూ కడుతున్నారు. ప్రజాసమస్యలపై ప్రజలు నాయకుల వద్దకు ,ప్రజాప్రతినిధుల ఇండ్లవద్దకు ఉదయాన్నే వెళ్ళేవారు. కాని సమస్యలు గాలికి వదిలేసి మా కూతురి పెళ్లి ,మా ఇంటి గృహప్రవేశం,ఇంట్లో శుభకార్యానికి మాఇంటికి రావాలి అని కుటుంబ సభ్యుడు, ఆగ్రామ నాయకుల ను వెంటబెట్టుకుని నాయకుల ఇండ్ల వద్దకు చేరుకొంటున్నారు. ఉదయాన్నే నాయకుడి ఇంటి ముందు ఆహ్వాన కార్డులు తీసుకొనటానికి ఒక ప్రజాధర్బారును తలపించేలా ఉంటుంది. కార్డులు ఇచ్ఛింది కాక కార్డులు ఇచ్ఛేటప్పుడు నాయకుడితోమరల ఒకఫోటో సెషన్స్. ఇదంతా నాయకులు కూడ ఇష్టపడి ఉత్సహపడి పరుగులు తీస్తున్నారు. ఇటీవల ఒక జిల్లా మాజీ మంత్రికి వచ్చిన ఆహ్వాన పత్రికలు చూస్తే వెళ్ళిరావడానికి , తిరిగి రావటానికి సంవత్సరం కాలం సరిపోదనటంలో సందేహం లేదు , అతిశయోక్తికాదు. ఇదంతా గ్రామాల్లో ఒకఫ్యాషన్ గా మరిపోయింది. ఇప్పుడు ఒక ట్రెండ్ నడుస్తోందిఅని చెప్పవచ్చు. అయినా పర్వలేదు.కాని ఇంటివాతవరణం పరిస్థితిని మరిచి , సందర్భంనకు తగ్గట్టుగా సాంప్రదాయం అనుగుణంగా వేడుకలు జరుపుకొంటే మంచిది అని ప్రజలు అనుకొంటున్నారు. దీనిని కాపాడవల్సిన బాధ్యత రాజకీయ నాయకుల పై కూడ ఉంది. మమ్ముల్ని గౌరవిస్తున్నారు , విలువ ఇస్తున్నారు అని మీరు క్యూ కడితే సాంప్రదాయ విలువలు మంటకలిపిన పాపంలో మీకు వాటా ఉంటుందని రాజకీయ నాయకులు గుర్తించాలి. నాయకులు మన ఇంటికి వస్తే మనకు గౌరవం ,మన కుటుంబానికి గౌరవం, ఇతరులకు ఇబ్బందులు తెచ్ఛిపెట్టే గౌరవాలు అక్కరలేదు అని కార్యకర్తలు గుర్తించిననాడు గ్రామానికి గౌరవం , మీకు గౌరవం నాయకునికి గౌరవం అని సభ్యసమాజం హితవు పలుకుతుంది.ఇది గమనించి వేడుకలు జరుపుకొంటారని ఆశిద్దాం

# గ్రీవెన్స్ డేలో అందిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

"గ్రీవెన్స్ డే లో" అందిన సమస్యలు సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ సమావేశ మందిందలో నిర్వహించిన "గ్రీవెన్స్ చే"లో అర్జీదారులు నుండి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు.చింతకాని మండలం లచ్చగూడెంకు చెందిన షేక్ కాసీంసాహెబ్ తాను వ్యవసాయ కూలీనని తనకు ఆసరా పింఛను మంజూరుడై సమర్పించిన దరఖాస్తును జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పరిశీలించి తగు చర్యం ఆదేశించారు.కూసుమంచి మండలంకు చేగొమ్మ గ్రామంకు చెందిన పోటు పెంటయ్య తనకు చేగొమ్మ రెవెన్యూ పరిధిలో గల ఖాతానం. 67లో సర్వేనెం. 80 ఆ2/1/1లో తనకు 1,3100కు గాను ఆన్లైన్లో, 1700 కుంటలు మాత్రమే చూపిస్తున్నదని 0.14 కుంటల భూమి నమోదు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి. తగు చర్యకై దూసుమంచి తహశీల్దారును ఆదేశించారు.ఖమ్మం నగరం మామిళ్ళగూడెంకు చెందిన అనుగోజు హిమబిందు తాను వితంతురాలిననని, తనకు ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్రూమ్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై రఘునాథపాలెం మండల తహశీల్దారును ఆదేశించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంకు చెందిన తీర్థాల సూర్యనారాయణ ముచ్చర్ల రెవెన్యూ పరిధిలో తన తండ్రిగారి ఆస్తి అయినటువంటి 30 ఎకరాల వ్యవసాయ భూమిలో ముగ్గురు తమ్ముళ్ళు, చెల్లి పాసుపుస్తకాలు. చేయించుకున్నారని వారి వద్ద నుండి తన వాటా తనకు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి. తగు చరకై కామేపల్లి మండలం తహశీల్దారును ఆదేశించారు. కూసుమంచి మండలం మంగల్ తండా గ్రామ పంచాయితీకి చెందిన తేజావత్. రమేష్ తెల్లరేషన్ కార్డు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యకై జిల్లా పౌర సరఫరా శాఖ అధికారికి సూచించారు. రేగుల చెలక గ్రామ సర్పంచ్ కె. రామారావు రఘునాథపాలెం మండలం రేగుల చెలక గ్రామ పంచాయితీకి చెందిన సర్వేనెం. 228లో 0-27 కుంటలు మంచినీటి బావుల ఖాళీ స్థలం దురాక్రమణ కాకుండా చూడగలరని సమర్పించిన దరఖాస్తును విచారించి నివేదిక సమర్పించవలసినదిగా అదనపు కలెక్టరు సూచించారు. సింగరేణి మండలం తొడితలగూడెం గ్రామ పంచాయితీ సర్పంచ్ గిరిజన ప్రాంతమైన తొలగూడెంలో మత్సపారిశ్రామిక సంఘం ఏర్పాటు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు. తీసుకోవాల్సిందిగా జిల్లా మత్సశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా అధికారులు తదితరులు "గ్రీవెన్స్ డే" లో పాల్గొన్నారు

# గురుకుల విద్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర కార్యదర్శి





ఏన్కూర్, ఫిబ్రవరి 6 (విజయం న్యూస్)

ఏన్కూర్ లోనే బాలుర గురుకుల విద్యాలయాన్ని సోమవారం తెలంగాణ గురుకుల విద్యాలయాల రాష్ట్ర కార్యదర్శి రమణకుమార్ సందర్శించారు. తరగతి గదులను, వంటశాలను, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గురుకుల విద్యాలయాలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సులభ మైన రీతిలో విద్యాబోధన జరగాలని, తద్వారా విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటారనీ అన్నారు. చదువుతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, పాటించే విధంగా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అదానీ అంశంపై చర్చకు బీఆర్ఎస్ ఉడుంపట్టు

**-చర్చించేంత వరకు కేంద్రాన్ని వదలం**

**-మళ్లీ నోటీసులు ఇస్తాం**

**-మా ఆందోళనను మరింత ఉధృతంగా కొనసాగిస్తాం**

**-తెలంగాణా బడ్జెట్ అద్భుతం**

**-విలేకరులతో బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభ నాయకులు నామ నాగేశ్వరరావు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా పార్లమెంట్ లో అదానీ అంశంపై చర్చ జరపాల్సిందేనని, అప్పటి వరకు పార్లమెంట్ ఉభయ సభలను స్తంభింపజేస్తూనే ఉంటామని బీఆర్ఎస్ స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్రాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదని పార్టీ పార్లమెంటరీ నేత కే.కేశవరావు, లోక్ సభ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం ఇక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అదానీ వ్యవహారంపై చర్చ జరిపేంత వరకు తమ ఆందోళనను మరింత ఉధృతంగా కొనసాగిస్తామని, మళ్ళీ మళ్ళీ నోటీసులు ఇస్తూనే ఉంటామని వెల్లడించారు. దేశ సమస్యలపై చర్చ జరగాలని అందరూ భావిస్తారని, కానీ తామే ముందుకొచ్చి చర్చ కోరినాకేంద్రం వెనక్కి పోతుందని అన్నారు.పార్లమెంట్ నిబంధనల ప్రకారం సమస్యలపై చర్చ కోరే హక్కు ప్రతి సభ్యునికి ఉంటుందన్నారు. నిబంధనల ప్రకారం నోటీసు ఇచ్చి చర్చ కోరాం.. వివక్షాలు కూడా మాతో పాటే నోటీసులు ఇచ్చాయి... అయినా కేంద్రం వాటిని పట్టించుకోకుండా కావాలనే ఈ అంశంలో వెనక్కి వెళు తుందని అన్నారు. ఎల్ ఐసీ, బ్యాంకుల్లో పేదలు, బడుగు, బలహీన వర్గాలు, ప్రజలు కష్టపడి సంపాదించుకున్న డబ్బును దాచుకున్నారని, అదానీ వ్యవహారం వల్ల తీవ్ర భయాందోళనలు చెందుతూ మానసికంగా ఇబ్బంది పడు తున్నారని అన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే ఎలాంటి తప్పు చేయకపోతే మాకంటే ముందే ఈ అంశంపై కేంద్రం చర్చను కోరాలి...తప్పు చేసింది కాబట్టే కావాలనే తప్పించుకుంటూ వెనక్కిపోతుందన్నారు. ప్రజల కష్టార్జితాన్ని గుర్తించి, తాము ముందుకు వచ్చి చర్చకు పట్టుబడుతున్నా మొండిగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. కేంద్రం ఇప్పటికైనా ముందుకు వచ్చి,పార్లమెంట్లో చర్చ జరిపి,దేశ ప్రజల మనోభావాలను గౌరవించాలన్నారు.

తెలంగాణా బడ్జెట్ అద్భుతం

తెలంగాణ బడ్జెట్ గురించి మాట్లాడుతూ బడ్జెట్ అద్భుతంగా ఉందన్నారు.ఇది రైతులు, పేదల బడ్జెట్ అన్నారు. రూ. 2లక్షల 90కోట్ల బడ్జెట్ ను సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రవేశపెట్టారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను ముందుకు తీసుకెళ్లేలా బడ్జెట్ ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఈ స్థాయి బడ్జెట్ లేదన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి కారణంగానే ఇంత పెద్ద బడ్జెట్ సీఎం ప్రవేశపెట్టారని చెప్పారు. పర్ క్యాపిటల్ ఇన్ కమ్ లో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. గ్రామ, పట్టణాభివృద్ధి జరగడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. నిధులు ఇవ్వకున్నా మేము అభివృద్ధి సాధిస్తున్నాం... ఇస్తే ఇంకా మరింత అభివృద్ధిని సాధించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రైతుల రాజ్యం రావాలన్నదే తమ పార్టీ అభిమతమన్నారు. అందుకోసం తమ నాయకుడు కృషి చేస్తున్నారని అన్నారు. అందుకే బడ్జెట్లో వ్యవసాయ రంగానికి పెద్ద ఎత్తున కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. ఇక మిగతా విషయాలకు వస్తే సొంత జాగా ఉంటే ఇల్లు కట్టుకునే వారికి రూ.3.లక్షలు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ప్రతి ఏడాది లక్ష ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. కేంద్రం తమ దగ్గర నుంచి డబ్బులు తీసుకోవడం తప్ప తిరిగి ఇవ్వడం లేదన్నారు. లక్నోలో పుట్టి, అక్కడే పెరిగిన ఓ విమాన ప్రయాణీకుడు తాను హైదరాబాద్ కి మారిపోయాను అని ఇవాళ తనతో చెప్పాడన్నారు. హైదరాబాద్ లోనే బిజినెస్ లు పెట్టుకున్నాం... ఇంకా విస్తరిస్తామని కూడా చెప్పారన్నారు. ఇది తెలంగాణా ఖ్యాతికి నిదర్శనమన్నారు. అన్ని వర్గాల ప్రజలను హైదరాబాద్ సిటీ అక్కున చేర్చుకుంటుందని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణకు 50శాతం నిధులు ఇవ్వాలని కేంద్రం మెలిక పెట్టిందని, ఇది కరెక్ట్ కాదన్నారు. కేంద్రమే భూసేకరణ వ్యయాన్ని కూడా భరించాలని నామ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో పార్టీ ఎంపీలు పాల్గొన్నారు.



# టిడిపి కార్యకర్తను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన: కూరపాటి



(ఖమ్మం-విజయంన్యూస్)

ఖమ్మం నగరంలోని మూడవ పట్టణానికి చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త గీత వేణు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు, ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ నాయకులు శ్రీ కూరపాటి వెంకటేశ్వర్లు వారి ఇంటికెళ్లి పరామర్శించటం జరిగింది. వేణు ఆరోగ్య పరిస్థితులు ఆర్థిక పరిస్థితులు తెలుసుకొని వారి కుటుంబానికి 20,000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది, వారికీ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు, పరామర్శించిన వారిలో గుత్తా సీతయ్య, పారిస్ వెంకన్న, కందిబండ నరసింహారావు, బాతరాజు కనకయ్య, తలపనేని జయరాం, శీలం రాములు, కుసుమ రాము, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్ అంకెల గారడి మాత్రమే

**పేదలకు ఒరిగేది ఏమి లేదు**
**విలేకర్ల సమావేశంలో బడ్జెట్ పై తీవ్రంగా ధ్వజమెత్తిన ఎమ్మెల్యే ఈటెల రాజేందర్**
**బీజేపీ నేత పాపారావును పరామర్శించిన ఎమ్మెల్యే**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
సామాన్య ప్రజలకు కోసం కాకుండా కేసీఆర్ కుటుంబం కోసం ఈ బడ్జెట్ ను ప్రవేశపెట్టినట్లు ఉందని బీజేపీ నేత, హుజరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఖమ్మం నగరంకు వచ్చిన ఈటెల రాజేందర్ బీజేపీ జిల్లా నేత డాక్టర్ పాపారావు ను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందర్ అసెంబ్లీ లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆరోపణలు చేశారు. పేద ప్రజలకు కావాల్సింది అంకెల గారడి కాదని, పెన్షన్ సకాలంలో వస్తుందా లేదా?, దవాఖానలో మందులు వస్తున్నాయా లేదా ?అనే సామాన్య ప్రజలు ఆలోచిస్తారని అన్నారు. రిటైర్డ్ అయిన ఉద్యోగులకి జి.పి.ఎఫ్ ఇచ్చే పరిస్తితి లేదు తెలంగాణ ప్రభుత్వంలో లేదని, హామీలు అమలు చేసే సత్తా మీకు ఉందా? లేదా ? అని ప్రశ్నారు. రుణమాఫీ చేస్తారా? లేదా ?..డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తారా ? లేదా ? , కాంట్రాక్ట్ ఉద్యోగులకి 6 నెలలకు ఒకసారి జీతాలు దళిత గిరిజన బందు కోసం వేల కోట్ల రూపాయలు లెక్క చూపిస్తున్నారు కానీ ఖర్చు పెట్టరని అన్నారు. పేదలకు ఉపయోగపడే ఆర్టీసీ కి మూడు లక్షల కోట్ల బడ్జెట్ లో డబ్బులు కేటాయించలేదని, ఆర్టీసీనీ బ్రహ్మదేవుడు కూడా కాపడలేదు అని కెసిఆర్ శాపం పెట్టినట్టు ఇప్పుడు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ బడ్జెట్ లో 4 వేల కోట్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. ఎపూటకి అపూట గడుపుతున్నారు. బీఆర్ఎస్ ను ఓడించేందుకు రాష్ట్ర ప్రజలు అంత ఎదురుచూస్తున్నారు అని ఈటల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వారు ఈటల రాజేందర్ ను కలిసి.. గ్రామీణ వైద్యులకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికేట్ ఇచ్చేలా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు హాజరైయ్యారు.



# తెలంగాణ బడ్జెట్ ప్రజారంజక బడ్జెట్

**- ఈ ఆర్థిక సవంత్సరంలో సీతారామ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తాం**
**రాష్ట్ర రవాణాశాఖమంత్రి మంత్రి అజయ్ కుమార్**



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ రూ.2,90,396 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం పట్ల రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాలకు భారీగా నిధులు కేటాయించి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిందంటూ కొనియాడారు. తెలంగాణ బడ్జెట్ దేశానికి మోడల్‌గా నిలుస్తూ, మహిళలు ఆర్థికంగా మరింత ప్రగతి సాధించేందుకు బడ్జెట్‌లో పెద్దపీట వేయడం సంతోషకరమని, దళితులు, మైనారిటీల భద్రత, సంక్షేమం, అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ అంకితభావంతో ముందుకు సాగుతున్నారని చెప్పడానికి ఈ బడ్జెట్ నిదర్శనమని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. సమస్త వర్గాల ప్రయోజనాలను పరిరక్షించే సమగ్ర బడ్జెట్ అని,అన్ని వర్గాలకు మేలు జరుగుతుంది అని మంత్రి అజయ్ కుమార్ అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి అని, ఈ ఆర్థిక సంవత్సరంలోనే సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలకు నీళ్లు ఇస్తామని ఎన్ఎస్పి లో నీటి లభ్యత ఉండని సమయాల్లో ఆయకట్టును స్థిరీకరించడం కోసం పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసి రెండు పంటలను పక్కాగా పండించుకునే అవకాశం ఖమ్మం జిల్లా ప్రజలకు రాబోతుంది అని మంత్రి పువ్వాడ ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా భూమి ఉన్న వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఒక్కొక్కరికి 3 లక్షల చొప్పున 7,890 కోట్లు బడ్జెట్ లో పెట్టారు అని వివరించారు.

## ఖరీఫ్ సీజన్ 2022-23 సంవత్సరానికి ధాన్యపు చెల్లింపు కు రూ39 కోట్లు విడుదల

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
జిల్లాలో 2022-23 ఖరీఫ్ సీజన్ కుగాను రైతుల నుండి సేకరించిన ధాన్యానికి చెల్లింపు నిమిత్తం సోమవారం ప్రభుత్వం నుండి రూ. 39 కోట్లు జిల్లాకు విడుదల అయినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి మొత్తం సంబంధిత రైతుల ఖాతాలకు నేరుగా మంగళవారం జమ చేయనున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో 42,101 మంది రైతుల నుండి రూ. 573.87 కోట్ల విలువ గల 2,88,618.760 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే 31,241 మంది రైతులకు రూ. 422.47 కోట్ల మొత్తం వారి వారి ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన అన్నారు. మిగిలిన రైతులకు రెండు మూడు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేటాయింపులు బాగున్నాయి, వ్యయంపైనే అనుమానాలు

**-వ్యవసాయం, సంక్షేమానికి ఉన్నంతలో ఫర్వాలేదు**
**-ఉన్నత విద్యకు, వైద్యానికి నిధులు పెంచాలి.**
**-సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం, ఫిబ్రవరి 6 (విజయంన్యూస్):
రూ .2,90,396 లక్షల కోట్లతో రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ (2023%--%24) కేటాయింపులు బాగున్నాయని, గత బడ్జెట్‌ను పరిశీలించినపుడు వ్యయంపైనే అనుమానాలున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు అన్నారు. ఉన్నంతలో వ్యవసాయ రంగానికి, సంక్షేమ రంగానికి కేటాయింపులు ఫరవాలేదన్నారు. రైతు రుణమాఫీ హామీని వడ్డీతో సహా నెరవేర్చాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ళకు 5 లక్షలు కేటాయించాలన్నారు. ఉన్నత విద్యకు, వైద్య రంగానికి కేటాయింపులు తగిన విధంగా లేవన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు త్రాగునీరు, 9 లక్షల ఎకరాలకు సాగు నీరందించే సీతారామ ప్రాజెక్టు నత్తతో పోటీపడి నడుస్తోందని, ఇరిగేషన్ పద్దుల్లో నుండి ఈ బడ్జెట్‌లో పూర్తి నిధులు కేటాయించాలని, ఖమ్మంను పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులుండాలన్నారు. గత రివైజ్డ్ బడ్జెట్‌లలో వ్యవసాయ, సంక్షేమ రంగాలకే కోత విధించారని గుర్తు చేశారు. వడ్డీలకే 20 వేల కోట్లు చెల్లించాల్సి ఉందని, తలసరి ఆదాయం జాతీయ సగటు కన్నా ఎన్నో రెట్లు ఎక్కువ ఉన్నప్పటికీ ఆర్థిక అసమానతలు తీవ్రంగా ఉన్నాయని, పేదరిక నిర్మూలనకు బడ్జెట్‌లో



కేటాయింపులుండాలన్నారు. 80 శాతం మందికి నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం లభించినపుడే నిజమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇది ఎన్నికల బడ్జెట్‌గా మిగలకుండా నూరు శాతం ఆచరణలో వ్యయం చేసే బడ్జెట్ ఉండాలన్నారు

# రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి

**- కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)
రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు అంకెల గారడీ, మాయ మాటలతో మేడి పండు మాదిరిగా రంగుల ప్రపంచంలాగా మెఘా బడ్జెట్ గా చూపించారని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయలేదని ఆరోపించారు. ప్రజలను మభ్య పెట్టడం.. మోసం చేయడానికి అంకెలు పెంచి బడ్జెట్ పెడుతున్నారని గతంలో అనేక మార్లు చెప్పిందే ఇప్పుడు నిజమైందని గుర్తు చేశారు. బడ్జెట్ ను సంపూర్ణంగా అమలు చేయాలన్న చిత్త శుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంటే వాస్తవిక బడ్జెట్ ను పెట్టే వారని, రాష్ట్ర బడ్జెట్ లో డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇంటి స్థలాల గురించి ఎక్కడ ప్రస్తావించలేదని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24గంటల పాటు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం 5గంటలు కూడ నాణ్యతగా ఇవ్వడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 50శాతం జనాభా కలిగిన బిసిలకు బడ్జెట్లో కేవలం 6229 కోట్లు మాత్రమే కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గత 8 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నది. ఈ సారి కూడ అదే విధంగా చేసిందన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని చెప్పిన పాలకులు ఈ బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం విచారకరమని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో రుణ మాఫీ అమలు చేయకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 16లక్షల మంది రైతులు బ్యాంకులల్లో డిఫాల్టర్లుగా మారారు.నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్ లో మాటే ఎత్తలేదన్నారు. బీసి యాక్షన్ ప్లాన్ ను విస్మరించారు.

